# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 6 | మే | 2025 | పేజీలు: 5




**కేంద్ర ప్రభుత్వ చర్యలకు నిరసనగా మే 20న బీడీ పరిశ్రమలో జరిగే సమ్మెను విజయవంతం చేయండి**

సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్

2



### రాజంపేటలో సైబర్ నేరాలపై

## అవగాహన కార్యక్రమం

### సీసీ కెమెరాల ఏర్పాటుపై ఎస్సై పుష్పరాజ్ ఆదేశం

**రాజంపేట మే 5 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం ప్రధాన చౌరస్తాలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మొబైల్ ఫోన్ వాడకం, కుల-మత బేధాలు, కులాంతర వివాహాలు, షీ టీం వంటి అంశాలపై కళా ప్రదర్శనల ద్వారా ప్రజలను చైతన్యపరిచారు. కళాబృంద సభ్యులు ప్రభాకర్, శేషవా రావు, తిరుపతి, సాయిలు ఈ కార్యక్రమంలో పాల్గొని వివిధ సామాజిక సమస్యలపై ప్రదర్శనలు ఇచ్చారు. రాజంపేట ఎస్సై పుష్పరాజ్ మాట్లాడుతూ, సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా వివిధ లోన్ యాప్‌ల ద్వారా చరవాణిలకు వచ్చే మెసేజ్‌లు, అనుమానాస్పద లింక్‌లను నమ్మవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని రక్షించుకోవాలని హెచ్చరించారు. అలాగే, రోడ్డు భద్రత, సామాజిక సామరస్యం వంటి అంశాలపై చైతన్యం అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై పుష్పరాజ్ మండల కేంద్రంలో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం సీసీ కెమెరాలు పనిచేయట్లేదు. త్వరలో వీటిని రిపేరు చేయించాలి. వివిధ దేవాలయాల్లో దొంగతనాలు జరుగుతున్నాయి. దీనిని నివారించేందుకు ప్రజలు గమనించి, కమిటీ

..మిగతా 2లో

### మే 15న పోచంపల్లిని సందర్శించనున్న

# మిస్ వరల్డ్ 2025 పోటీదారులు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 5.** ఒక ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలో భాగస్వాములు అవుతున్న మిస్ వరల్డ్ -2025 గ్రూప్ -2 పోటీదారులు మే 15న ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామం పోచంపల్లిని సందర్శించనున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమం భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ వస్త్ర సంప్రదాయాలలో ఒకటైన పోచంపల్లి ఇక్కత్ పై ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది. తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న పోచంపల్లి, దాని సంక్లిష్టమైన ఇక్కత్ నేత పద్ధతులకు అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకుంది. పోచంపల్లిని యునెస్కో "ప్రపంచంలోని ఉత్తమ పర్యాటక గ్రామం"గా గుర్తించింది, ఇది చేతిపనులు, సంస్కృతి మరియు వారసత్వానికి సజీవ మ్యూజియం. మిస్ వరల్డ్ పోటీదారులు ఇక్కత్ సాంప్రదాయ టై-అండ్-డై ప్రక్రియను అనుభవిస్తారు, నిష్ణాతులైన నేత కార్మికులతో సంభాషిస్తారు మరియు హైదరాబాద్ నిజాంలు ఒకప్పుడు అభిమానించిన డబుల్ ఇకాట్ కళాఖండం అయిన ఐకానిక్ టెలియా రుమల్ తయారీని చూస్తారు. ఆచార్య వినోబా భావే నేతృత్వంలోని భూదాన్ ఉద్యమంలో చారిత్రాత్మక పాత్ర పోషించిన ఈ గ్రామం



వస్త్ర కళాత్మకత మరియు సామాజిక-సాంస్కృతిక వారసత్వం యొక్క అరుదైన మిశ్రమాన్ని అందిస్తుంది. మిస్ వరల్డ్ వేదిక అపూర్వమైన అంతర్జాతీయ దృశ్యమానతను అందిస్తున్నందున, ఈ ప్రతిష్టాత్మక సందర్శన తెలంగాణ యొక్క గొప్ప చేనేత వారసత్వాన్ని ప్రపంచ పటంలో ఉంచుతుంది. పోచంపల్లి యొక్క శక్తివంతమైన నేత, గ్రామీణ హస్తకళ మరియు సాంస్కృతిక లోతును ప్రదర్శించడం ద్వారా, ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఉన్న చేనేత అభిమానులకు భారతదేశ జీవన సంప్రదాయాల యొక్క శక్తివంతమైన వేడుకగా మారుతుంది. ఈ నెల చివర్లో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలే కోసం అంచనాలు పెరుగుతున్న కొద్దీ, పోచంపల్లి సందర్శన ఒక హైలైట్‌గా ఉంటుంది. - చేనేత వారసత్వాన్ని , మగ్గం తెలంగాణ కథను ప్రపంచానికి తెలియజేస్తుంది.

# తాండూర్ గేటు వద్ద కారు ఆటో ఢీ



### పలువురికి తీవ్ర గాయాలు

**నాగిరెడ్డిపేట్, మే 5(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలంలోని బోధన్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై తాండూరు గేటు వద్ద సోమవారం రాత్రి కారు,ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా గోమారం గ్రామానికి చెందిన హుస్సేన్ తన తల్లి ఖాసీంబీ,అక్క పాతిమతో కలిసి ఆటోలో ఎల్లారెడ్డి నుండి మెదక్ వెళుతుండగా జలాల్ పూర్ గ్రామానికి చెందిన కార్గం మల్లేశం తన స్వంత కారులో గోపాల్ పెట్ నుంచి ఇంటికి వెళ్తుండగా తాండూరు గేటు వద్ద రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. కాగా ఆటో కారు పైకి దూసుకెళ్లిందని స్థానికులు తెలిపారు.ఈ ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



## ఎన్నారై అడ్వయిజరీ కమిటీ సభ్యులతో కలసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన టీజీఎండిసి చైర్మన్ అనిల్ ఈరవత్రి

**బాల్కొండ ఆర్ సి మే 5 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ఇటీవల ప్రభుత్వం నియమించిన ఎన్నారై అడ్వయిజరీ కమిటీ సభ్యులు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని సోమవారం ఉదయం ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి ఆధ్వర్యంలో కమిటీ చైర్మన్ అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు, గుగ్గిల్ల రవిగౌడ్, నంగి దేవేందర్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల సీఎంను కలిశారు. సమగ్ర ఎన్నారై పాలసీతో కూడిన గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయడానికి తమ కమిటీ అధ్యయనం చేసి నివేదిక తయారు చేస్తుందని డా. వినోద్ అన్నారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అనిల్ ఈరవత్రి ఈ సందర్భంగా అన్నారు.



### 4వ వార్డు దేవునిపల్లిలో
## డ్రైనేజీ పనులు ప్రారంభం

**ఎల్లారెడ్డి మే 5 (ప్రజా జ్యోతి )** మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు దేవునిపల్లిలో డ్రైనేజీ పనులను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సొసైటీ డైరెక్టర్ నాగం గోపికృష్ణ వార్డు నాయకులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 4 వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రత్యేక నిధులను మంజూరు చేసినట్లు వారు తెలిపారు. ఈ నిధులతో డ్రైనేజీ అభివృద్ధి చేస్తూ ప్రధాన డ్రైనేజీలలో కలిపే విధంగా నిర్మాణం పనులు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగం గోపికృష్ణ,కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి పట్టణ యూత్ అధ్యక్షులు సిద్దు, ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షులు నాగం శ్రీనివాస్, 4వ వార్డు అధ్యక్షులు దుంపల శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ అంజయ్య, మాజీ ఎంపీటీసీ గోవింద్ మాజీ కౌన్సిలర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ చర్యలకు నిరసనగా మే 20న బీడీ పరిశ్రమలో జరిగే
# సమ్మెను విజయవంతం చేయండి
### సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 5.** మే 20న దేశవ్యాప్తంగా దేశవ్యాప్తంగా బీడీ పరిశ్రమ రక్షణకై 1000 బీడీలకు కూలి 750 ఇవ్వాలని 26 రోజులు కారా□నా నడిపించాలని రాజీనామా చేసిన కార్మికులకు కనీస పెన్షన్ 10000 ఇవ్వాలని కార్మికులకు పక్కా గృహాలు కాలనీలో నిర్మించాలని వారి పిల్లలకు స్కాలర్షిప్లు ఇవ్వాలని బీడీ కంపెనీ యాజమాన్యాలు కార్మికుల దగ్గర గుంజుకునే 2000 బీడీలు మాఫీ చేయాలని జరిగే జాతీయ సమ్మెలో బీడీ కార్మికులు అందరూ కూడా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని చంద్రశేఖర్ కోరారు మే 20న జరిగే సమ్మెకు సంబంధించిన నోటీసులను సోమవారం బీడీ యాజమాన్యాలకు సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. దేశాయ్ వాణి సూపర్ శివాజీ ఠాగూర్ లంగర్ వి ఎస్ ఠాకూర్ దీపక్ గోట్ మార్క్ ఇండియన్ టొబాకో ఈ అన్ని బీడీ కంపెనీల యజమానులకు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది ఈరోజు కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీడీ పరిశ్రమను నాశనం చేసి సీక్రెట్ కంపెనీలకు ఉపయోగం జరిగే విధంగా చర్యలు చేపట్టిందని దీనివల్ల బీడీ పరిశ్రమపై ఆధారపడిన లక్షలాదిమంది బీడీ కార్మికులు పని దినాలు తగ్గిపోయి రేట్లు పెరుగక దోపిడీకి గురవుతున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీడీ పరిశ్రమపై 18 శాతం జీఎస్టీ వేసి పరిశ్రమ నడ్డి విరిగొట్టిందని అలాగే కార్మికులకు వచ్చే హౌసింగ్ స్కీమ్ ను రద్దు చేసిందని వారి పిల్లలకు ఇచ్చే స్కాలర్షిప్లను ఆపేసిందని అన్నారు. ప్రధానంగా ప్రభుత్వ చర్యల వల్ల పని దినాలు నష్టపోయి 26 రోజులు నడవాల్సిన కారణాలు ఈరోజు 10 11 రోజులు మాత్రమే నడుస్తున్నాయి కనీస వేతనం ఒక 1000 బీడీలకు 750 రూపాయలు ఇవ్వాల్సింది పోయి 250 రూపాయలు మాత్రమే యజమానియాలు చెల్లిస్తున్నాయి ప్రభుత్వము కోబ్రా చట్టం పెట్టి పై నుండి ఇబ్బందుల గురిచేస్తుంది తక్కువ పూలే ఇస్తున్న యజమాన్యాల మీద చర్యలు తీసుకోకపోగా యజమాన్యాలు కార్మికులను వేధించడానికి ఉపయోగపడే చట్టాలను కార్మికులకు అనుకూలంగా ఉన్న వాటిని రద్దుచేసి 44 చట్టాలు ఉంటే వాటిని రద్దు చేసి నాలుగు కోడ్ బిల్లులు యజమాన్యం అనుకూలంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం తయారు చేస్తా ఉన్నది ఒక్క మన జిల్లాలోనే 1,50,000 మంది కార్మికులు నష్టం పోతున్నారు కనీసం ఈఎస్ఐ హాస్పిటల్స్ సౌకర్యం లేదు పనిచేసే కార్మికుల నుండి కొన్ని పెద్ద బీడీ కంపెనీలు వాళ్ల కష్టార్జితం నెలకు రెండు వేల బీడీలను ఉల్టా గుంజుకుంటున్నది రాజీనామా చేసిన కార్మికులకు కనీస పెన్షన్ 600, 700 రావడం సిగ్గుచేటు అని అన్నారు మే 20న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో బీడీ కార్మికుల ప్రధాన డిమాండ్లైన కనీస వేతనం ఒక 1000 బీడీలకు 750 రూపాయలు ఇవ్వాలని 26 రోజులు కారా□నాలు నడిపించాలనికార్మికులకు పక్కా ఇండ్లు మంజూరు చేయాలని వారి పిల్లలకు స్కాలర్షిప్లు ఇవ్వాలని ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణం మంజూరు చేయాలని యజమాన్యాలు అక్రమంగా వసూలు చేస్తున్న 2000 బీడీలను మాఫీ చేయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అరుణ్, రాజనర్సు, పురుషోత్తం, చక్రపాణి, రాములు, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.



### రాజంపేటలో సైబర్ నేరాలపై
## అవగాహన కార్యక్రమం

మొదటి పేజీ తరువాయి...

ఏర్పాటు చేసుకొని తొందరలో సీసీ కెమెరాలు అమర్చాలి, అని కోరారు. దొంగతనాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకమని, వీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం, సైబర్ మోసాలకు సంబంధించిన చీటింగ్ నంబర్ 8712686094 ను నివేదించిన వారికి రూ.100 బహుమతి ఇస్తామని, సంబంధిత వివరాలను 1930 నంబర్‌కు తెలపాలని ఎస్సై ప్రకటించారు. ఈ కార్యక్రమం ప్రజల్లో సైబర్ నేరాలు, భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. రాజంపేట మండల కేంద్రంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న పోలీస్ కళాబృందం సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మైనారిటీ పాఠశాలలో
## కొనసాగుతున్న అడ్మిషన్
### 8న లక్కీడ్రా ద్వారా నాన్ మైనారిటీ విద్యార్థుల ఎంపిక



**ఎల్లారెడ్డి ఏప్రిల్ - 05 (ప్రజా జ్యోతి )** మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు కొనసాగుతున్నాయని ప్రిన్సిపల్ మహమ్మద్ రఫత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో పూర్తి 40 సీట్లతో పాటు, 6,7,8,9 తరగతుల్లో పరిమిత సంఖ్యలో బ్యాక్ లాగ్ మైనారిటీ కేటగిరి సీట్లకు ఈనెల 7లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. 2024 -25 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు 5వ తరగతిలో ప్రవేశానికి అర్హులని తెలిపారు. 5వ తరగతిలో మొత్తం 40సీట్లకు గాను 30 సీట్లు మైనారిటీ విద్యార్టులకు, 5 సీట్లు బీసీలకు , 2 సీట్లు ఎస్సీలకు, ఎస్టీలకు 2, ఓసిలకు 1 సీటు చొప్పున కేటాయించడం జరుగుతుందన్నారు. మైనారిటీ విద్యార్థులకు ముందు వచ్చిన వారికి ముందుగా సీట్లు కేటాయించే విధానం అమలు చేయ బడుతుందన్నారు. నాన్ - మైనార్టీ సీట్లకు వచ్చిన దరఖాస్తుల్లో నుంచి ఈనెల 8న లక్కి డిప్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన బోధన, పోషకాహారంతో కూడిన సంపూర్ణ భోజనం, ఉచితంగా స్కూల్ యూనిఫామ్, స్పోర్ట్స్ డ్రెస్, పాఠ్యపుస్తకాలు,రాత పుస్తకాలు, కాస్మోటిక్ కిట్స్ ఉచితంగా అందిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 7331170815, 9705346569 సంప్రదించాలని కోరారు.



## ప్రమాదానికి విద్యుత్ స్తంభం భయాందోళనలలో గ్రామస్తులు

**ఎల్లారెడ్డి మే -5(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని నాలుగవ వార్డు దేవునిపల్లిలో పురాతన విద్యుత్ స్తంభం అడుగుభాగంలో విరిగి ఒక వైపుకు వంగిపోయింది. ఈ స్తంభానికి విద్యుత్ తీగలు పక్కనే ఉన్న దాబా పైకప్పును తాకుతున్నట్లు స్థానికులు తెలిపారు. దీంతో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారి ఏ పరిస్థితిలోనైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఇది ప్రధాన కూడలిలో ఉన్న ముఖ్య విద్యుత్ స్తంభం కావడం, మూడు దారుల గుండా విద్యుత్ సరఫరా జరిగే మూల స్తంభం కావడంతో సమస్య మరింత తీవ్రమైంది. విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి కొత్త విద్యుత్ స్తంభాన్ని తొలగించి నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## బాలిక అదృశ్యం కేసు నమోదు



**ఎల్లారెడ్డి మే 5 (ప్రజా జ్యోతి)** బాలిక అదృశ్యమైన ఘటన సోమవారం ఎల్లారెడ్డి మండల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు. ఎస్సై బొజ్జ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డికి చెందిన దేవావత్ నిధారాణి గత నెల 28వ తేదీన నిధారాణి కుటుంబ సభ్యులు ఇంట్లో ఉండగా, ఇంటి బయట ఉన్న లైట్లను ఆఫ్ చేస్తానని చెప్పి వెళ్లి తిరిగి రాలేదని, నిధారాణి తల్లి భాను ఏల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందన్నారు. కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో, బంధువులలో వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో బాధిత కుటుంబ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బొజ్జ ఎస్ తెలిపారు.



## ఉచిత వాలీబాల్ కోచింగ్ ముగింపు

**ప్రజాజ్యోతి న్యూస్ నిజామాబాదు రూరల్ ఆర్ సి** గత నెల ఏప్రిల్ 17 తేది నుంచి నిరహించిన వేసవి ఉచిత వాలీబాల్ శిక్షణ శిభిరం 20 రోజుల్లో 40 సెషన్స్ క్యాంపు నిర్వహించడం జరిగింది. శిక్షణ శిభిరం లో క్రీడాకారులను జట్లు గా విభజించి పీవీల్ పడకల్ ▯ వాలీబాల్ లీగ్ నిర్వహించడం జరిగింది. ఈ లీగ్ లో ఠాగూర్ టీం ఛాంపియన్ గా నిలిచింది. ఈ క్యాంపు లో రోజు దాదాపుగా 70 క్రీడాకారులు హాజరు అయ్యారు. క్యాంపస్ లో పాల్గొన్న క్రీడాకారులందరికి బహుమతులు అందించడం జరిగింది. దీనికి సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం సురేందర్ రెడ్డిగారు, గ్రామంభివృద్ధి కమిటీ కి ప్రత్యక ధన్యవాదములు.




## విద్యార్థికి అభినందించిన గ్రామస్తులు

**బాల్కొండ ఆర్ సి మే 5 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో హైదరాబాదులోని సిబిఎస్ఇ పాఠశాలలో చదువుతున్న నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలంలోని జాగీర్యాల్ గ్రామానికి చెందిన వాకా శ్రీహరి తనయుడు ఐదోవ తరగతి చదువుతున్న వాక సాయి ధీరాజ్ 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ 2024 -25 అండర్ 14 బాయ్స్ నేషనల్ స్థాయి గేమ్స్ లో పాల్గొనడం జరిగింది. చక్కటి ప్రతిభ కనబరిచిన వాక సాయి ధీరాజ్ కు 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ నిర్వాహకులు సర్టిఫికెట్ తో సన్మానించి అభినందించారు.అతిచిన్న వయసులో హైదరాబాదు నుండి ఢిల్లీ వరకు వెళ్లి నేషనల్ స్థాయిలో పోటీలో పాల్గొని చక్కటి ప్రతిభ కనబడచినందుకు తల్లిదండ్రులు గ్రామస్తులు విద్యార్థికి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా పోచమ్మకు బోనాలు

**నాగిరెడ్డిపేట్, మే 5( ప్రజాజ్యోతి):** శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో భాగంగా సోమవారం నాగిరెడ్డిపేట మండలంలోని రాఘవపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతైన పోచమ్మ తల్లికి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు ప్రతీ ఇంటి నుంచి బోనం తయారుచేసుకొని ఆలయానికి తరలివెల్లి బోనాలను సమర్పించారు.అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు.యువకుల కేరింతలు మధ్య బోనాలు, ఊరేగింపు నిర్వహించారు. వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని మొక్కుకున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ కులస్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

### పాల్గొన్న రాష్ట్ర నాయకులు




**ఆర్మూర్, మే05 ఆర్ సి ( ప్రజా జ్యోతి)** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీ సాయి గార్డెన్ లో ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థగత ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వం అధ్యక్షుడైన మానాల మోహన్ రెడ్డి, అధ్యక్షతన స్థాయి సమావేశం కార్యకర్తలను నిర్దేశించి ఏర్పాటు చేయడం జరిగింది రాబోవు స్థానిక ఎన్నికలు జడ్పిటిసి,ఎంపీటీసీలు మున్సిపాలిటీలు ,సర్పంచులు , ఏ ఎన్నికలు వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.అయితే కాంగ్రెస్ పార్టీకి సంస్థ గత ఎన్నికలు నిర్వహణ కోసం అడ్వైజర్లుగా రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, అలాగే మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ తాయారు బిన్ హందన్, లను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వీరిని నియమించి కార్యకర్తలకు పార్టీ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ గురించి క్షుణంగా తెలపాలని పార్టీ మమ్మల్ని పంపిందని వారి సమావేశంలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి ఎన్నికలు నిర్మాణ కొరకు పోటీ చేసేవారు వారి యొక్క బయోడేటా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఫామ్స్ పై పూర్తిగా నింపి ఏ పదవికి అయితే పోటీ చేస్తారో అక్కడ రాసి ఇవ్వాల్సిందిగా కార్యకర్తలను కోరారు. డబ్బులు ఇస్తేనో పదవులు రావని కష్టపడి పని చేసిన కార్యకర్తలకు పదవులు వస్తాయని వార్తలు పారు. ఈ సమావేశానికి రాష్ట్ర విత్తన అభివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డి, రాష్ట్ర పీసీసీ కార్యదర్శి ఏ బి చిన్న, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ రెడ్డి, మునిపల్లి సాయి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు బిసి సంఘాల అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎన్ఎస్యుఐ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మీరు హిందీ సినిమా ఫులే చూడాలి




**ప్రజాజ్యోతి న్యూస్ నిజామాబాదు జ్యోతిరావు పూలే కష్టాల జీవితంపై సినిమాను మేము ఫ్యామిలీతో సహా కల్సి ఆదివారం ముంబైలోని బాంద్రా టాకీస్ లో చూశాం. చిత్రంలో పూలే అవిశ్రాంత దేశీయ మేధో ప్రయత్నాలు వాటిని కార్యాచరణతో కలిపారు. ఇది డాక్టర్ అంబేడ్కర్ కు భారతదేశంలోని బ్రాహ్మణీయ కులవ్యవస్థను నాశనం చేయడానికి బలాన్ని ఇచ్చిందనడంలో సందేహం లేదు. ఈ సినిమా చూస్తున్నప్పుడు పూలే దంపతులు అమానవీయ కులవర్గ అసమానతలకి విరుద్ధంగా చాలా కాలం పోరాడారని, పరిణామం వారి జీవితాలు దుర్భరమైన వాస్తవం ప్రజలు గ్రహిస్తారు. అట్టి చరిత్ర వెల్లడవుతుంది. విద్యార్థులకు చదివిన జ్ఞాపకాలు మేల్కొంటాయి. సినిమా చూడటం వల్ల యువతరం భవిష్యత్ సామాజిక మార్పు దిశను అర్థం చేసుకోవడానికి ఖచ్చితంగా దోహద పడుతుంది. జ్యోతిబా సావిత్రిమాయి పూలేల పోరాటంలో ఫాతిమా షేక్ మద్దతు ఎలా కీలక పాత్ర పోషించార నేటువంటి సంఘటనలను "పూలే" చిత్రం స్పష్టంగా చిత్రీకరించింది. ఇది యువతకు ఖచ్చితంగా చాలా ప్రేరణను అందిస్తుంది. వారి సామాజిక సాంస్కృతిక ఉద్యమం దేశానికి ఓ మైలు రాయి. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద 2.48 కోట్లకు పైగా వసూలు చేసిందంటారు. ఐతే సినిమా అభిమానులు ఉద్యమాభిమానులు తప్పకుండా థియేటర్లకు వెళ్లి ఈ చిత్రం చూడాలని అభ్యర్థిస్తున్నాం.**



## భూ ప్రకంపనలు.. పరుగులు తీసిన ప్రజలు

**బాల్కొండ ఆర్ సి మే 5 ప్రజా జ్యోతి** భీంగల్ మండలంలో పల్లికొండ భాచన్ పల్లి పిప్రి పురాన్ పెట్ గ్రామంలో జిల్లావ్యాప్తంగా భూప్రకంపనలు సంభవించాయి. ప్రాంతాల్లో ఒక్కసారిగా భూమి కంపించింది. ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేలుపై 3.5గా భూకంప తీవ్రత నమోదైంది. దాదాపు ఐదు సెకన్లపాటు భూమి కంపించడంతో ప్రజలు తీవ్రభయాందోళనకు గురయ్యారు. ఇళ్లలోని సామగ్రి సైతం కదిలిపోవడంతో ఏ జరుగుతుందో అర్థంకాక భయంతో బయటకు పరుగులు తీశారు. స్థానికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మరి ముఖ్యంగా మండలాల్లో కొన్ని సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చాయి. అలాగే పలు చోట్ల భూప్రకంపనలు చోటుచేసుకున్నట్లు సమాచారం.

## వేసవి కాల ప్రత్యేక శిక్షణ శిబిరం

**నిజామాబాద్ జిల్లా రూరల్ మే 5 ప్రజా జ్యోతి** ప్రభుత్వ ఆదేశానుసారము జక్రాన్ పల్లి మండలంలో తేదీ 10-5- 25 నుండి విద్యార్థులకు వేసవి కాల ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని ఉన్నత పాఠశాల జక్రం పెల్లి నందు ఏర్పాటు చేయడం జరుగుతున్నది.ఈ వేసవి సెలవుల యందు విద్యార్థులు ప్రత్యేక శిక్షణలో పాల్గొని వివిధ కళల యందు నైపుణ్యాన్ని పెంపొందించుకోనగలరు. ఈ శిక్షణలో సంగీతము, నృత్యము, చిత్రలేఖనము, యోగ మరియు కరాటే వంటి వాటిలో శిక్షణను సంబంధిత నిపుణులు ఇవ్వడం జరుగుతుంది. దీనికి నాలుగవ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న అన్ని యాజమాన్య విద్యార్థులు అర్హులు. ఇది పూర్తిగా ఉచితము.విద్యార్థులకు కావలసిన సంబంధిత సామాగ్రి కూడా ఉచితంగా అందించడం జరుగుతుంది. దీనితోపాటు విద్యార్థులకు అల్పాహారం కూడా అందించడం జరుగుతుంది. లిమిటెడ్ సీట్లు ఉన్నందున రిజిస్ట్రేషన్ చేయించుకున్న మొదటి వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. విద్యార్థులు తల్లిదండ్రులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొనగలరని మనవి.వివరాలకు మండల విద్యాధికారి మూడేళ్ల శ్రీనివాస్ ని ఎంఈఓ ఆఫీస్ నందు గాని 9490148360 ఫోన్ నందు సంప్రదించగలరు.



## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న సినీ నిర్మాత దిల్ రాజ్

**బాల్కొండ ఆర్ సి మే 5 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం లోని లింబాద్రిగుట్టపై ఉన్న శ్రీ లింబాద్రి లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు దంపతులు అనంతరం భీమ్గల్ గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొదిరే స్వామి,పట్టణ అధ్యక్షులు జెజె నరసయ్య,డిసిసి ప్రధాన కార్యదర్శి కుంట రమేష్, అనంతరావు,గోపాల్ నాయక్,కొరడి రాజు,యువజన జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్ర, సర్వసమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవి ఉపాధ్యక్షుడు గంగ మోహన్, కల్పన, గంగా మాని, ఏంకమ్మ,మల్లెల లక్ష్మణ్, సురేష్,శ్రీను,మహేష్,అనిల్ గౌడ్, సేవాలాల్,శ్యామ్ రాజ్,రాజేష్, కిషన్,గంగాధర్, ముతన్న, రంజిత్,రమేష్,రవి,నరేష్,సాయి,శ్రీకాంత్,నవిన్,చందు తదితరులు పాల్గొన్నారు.



## టైమ్స్ నౌ" ఉత్తమ హాస్పిటల్‌గా వెల్నెస్ హాస్పిటల్స్ ఎంపిక

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** టైమ్స్ నౌ" ఆధ్వర్యం లో నిర్వహించిన "టైమ్స్ నెట్ వర్క్ ఇండియా హెల్త్ సమ్మిట్ 2025లో దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వే లో అత్యాధునిక, బెస్ట్ పేషెంట్ సెంట్రిక్ ఆసుపత్రి గా వెల్నెస్ హాస్పిటల్స్ ఎంపికై తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ చేతులమీదుగా ఎం.డి లు తాళ్ల సుమన్ గౌడ్ ,అసద్ ఖాన్ ,వివేకానంద రెడ్డి అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ వెల్నెస్ హాస్పిటల్స్ బృందాన్ని అభినందించారని వెల్నెస్ హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ కుమార్ తెలిపారు.త్వరలో నిజామాబాద్ లో వెల్నెస్ హాస్పిటల్స్ బ్రాంచ్ ప్రారంభం అవ్వబోతుందని ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందిస్తామని బోదు అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.



## బోర్గంలోని తాళం వేసిన ఇంట్లో చోరి

**రెంజల్, మే 05(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చొరబడి దొంగతనం చేశారు.బోర్గం గ్రామానికి చెందిన నారాయణ అనే వ్యక్తి తన ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్ళాడు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడి రెండు తులాల బంగారం,12తులాల వెండి, 70వేల నగదు దోచుకెళ్లారు. బాధితుడి పిర్యాదు మేరకు ఎస్ఐ చంద్రమోహన్ సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం సహాయంతో ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసినట్లు తెలియజేసారు.

# దళిత బంధు యూనిట్లు దళారుల చేతుల్లో..








**ఒక యూనిట్ కు 10 లక్షల రూపాయలు..**

**కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.**

**జాడ లేని యూనిట్లు..పర్యవేక్షణ చేయని పనిమంతులు !**

**ఎస్సీ కార్పొరేషన్ అధికారుల అలసత్వం**

**ఆర్మూర్,మే 05 ఆర్ సి( ప్రజ జ్యోతి)** ఆర్మూర్,నియోజకవర్గం లో గత టిఆర్ఎస్ ప్రభుత్వం లో దళితులు అణగారిన వారు.బాగుపడాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంమొత్తం లో దళితులపై ప్రేమ చూపి దళిత బంధు అనే కొత్త పథకంఆనాటి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారికంగా ప్రారంభించారు.ఆలోచన విధానంలోఎంతో గొప్పది గా దళిత బందు పథకం కనబడింది.దళితులపై ప్రేమతో రాష్ట్రంలోని ప్రతి ఒక ఎమ్మెల్యే నియోజకవర్గానికి 100 నుండి 200వందల వరకు యూనిట్లను ఇచ్చారు.అయితే నిరుపేద దళితులను ఎంపిక చేయకుండాఉన్నత స్థాయి లో ఉన్నవారిని ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. ఎమ్మెల్యేలు చెప్పిన వారికె దళిత బంధు యూనిట్ మంజూరు.చేశారు.ప్రతి నియోజకవర్గానికి ఎస్సీ కార్పొరేషన్ అధికారులు చేసిన గ్రౌండ్ రిపోర్ట్ సర్వేను పక్కన పెట్టి ఎమ్మెల్యే చెప్పిన వారికె దళిత బంధు యూనిట్ మంజూరు. చేసి ఎంపికైన వారికి వారు ఏదైతే కోరుకున్నారో అదే యూనిట్ ఇచ్చివారికీ ఇచ్చి కుటుంబాన్ని పోషించుకోవాలి అనే ఉద్దేశం ఇది దళిత బంధు యొక్క నియమ నిబంధన!కానీ యూనిట్ పొందిన దళిత బంధు లబ్ధిదారులు ఆ యూనిట్ దళారుల చేతికి కమిషన్ తీసుకుని అప్పగించేశారు.! అనే గుసగుసలు అక్కడక్కడ వినిపిస్తున్నాయి ఆలా దళారులకు అమ్ముకున్న వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు ఉంటాయో ఎస్సీ కార్పొరేషన్ అధికారులే తేల్చాల్సి ఉంది.దళిత బంధు పథకం ఉద్దేశం ఏమంటే దరిద్రంలో ఉన్న దళిత కుటుంబాలను ధనవంతులుగా చేయడమే దళిత బంధు పథకం యొక్క ఉద్దేశం కానీ అది ఆశించినంత ఫలితాలను ఇవ్వలేకపోయిందనే విమర్శలు అయితే వస్తున్నాయి గత టిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన ఈ పథకం దళితులకు లబ్ది జరిగిందో లేదో దేవుడెరుగు కానీ దళారులు మాత్రం ఆరు కాయలు మూడు పూవులుగా సంపాదించుకుంటున్నారు.దళిత బందు పథకంలో యూనిట్స్, ప్రధానమైనవిగా ప్రభుత్వం నిర్ణయించింది ఒక కుటుంబం జీవనం సాగించాలనే ఉద్దేశంతో యూనిట్స్, ట్రాక్టర్ ట్రాలీ, ఎలక్ట్రికల్ షాప్, హోల్ సేల్ జనరల్ షాప్, ఆన్లైన్ ట్రావెల్స్ ఏజెన్సీస్, ఫోర్ వీలర్స్,కార్లు, ఫుట్ వేర్స్, రెడీమేడ్ బట్టల షాప్,కిరాణా షాప్, జనరల్ స్టోర్, ఇలాంటి వి కుటుంబ పోషణ చేసుకొని బ్రతకడానికి ప్రభుత్వం ఇస్తే వాటిని కాస్త కమిషన్లు తీసుకుని దళారులకు ఇవ్వడంతో నిజమైన పేద దళితులు ఎంతో మనోవేదనకు గురవుతున్నారని స్థానికులు వారి సందేహాలను వ్యక్తం చేస్తున్నారు.

### యూనిట్లను పరిశీలించడంలో అలసత్వంలి

నియోజకవర్గంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారులు దళిత బంధు పథకంలో ఎందరుయూనిట్లు పొందిన లబ్ధిదారుల జాబితా పట్టుకొని పరిశీలన చేస్తే ఆ యూనిట్ ను సక్రమంగా నడిపిస్తున్నారా లేదా అని పర్యవేక్షణ చేస్తే అక్రమ లబ్ధిదారులు దొరికే అవకాశం ఉంది బాధ్యత గల అధికారులు లబ్ధిదారుల వైపు కన్నెత్తి చూడకపోవడం వెనక పలు విమర్శలు వినిపిస్తున్నాయి.ఇచ్చిన యూనిట్ ఎవరి చేతిలో ఉందో విచారణ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులైన ఎస్సీ కార్పొరేషన్ కు ఉంది ఒకవేళ యూనిట్ దళారులకు అమ్మి కమిషన్ తీసుకున్న అది నేరం గనుక అలాంటి వారిని గుర్తించి దళిత బంధు గైడ్లైన్స్ ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది కాబట్టి ఇలా దళారుల చేతికి దళిత బంధు యూనిట్ లు ఎన్ని వెళ్లయో లెక్కా తెలిసిఉంది దళారలుకు అమ్ముకున్న వారి పై చర్యలు తీసుకుంటరా? నిజమైన పేద దళితుల కుమాత్రం అన్యాయం జరిగిందనే విమర్శలు అయితే గత ప్రభుత్వం పై వినిపిస్తున్నాయి.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్

**రెంజల్, మే 05(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని పేపర్ మిల్ గ్రామంలో లబ్ధిదారులు నిర్మిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ను లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఒక పేదవాడి కళ ఇల్లు కట్టుకోవడం ఆ కళ కలలాగే మిగిలిపోకుండా ఉండడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం తీసుకువచ్చి పేదవాడి కలను నెరవేరిచే దిశగా ముందుకు సాగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రఫిక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి

# ఇక్కడ కలిసాము

### పదవ తరగతి

### పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ఆర్మూర్, మే05 ఆర్ సి ( ప్రజా జ్యోతి)** ఆర్మూర్, విద్యా సంవత్సరం 2003–2004 బ్యాచ్ గోవింద్ పెట్ పదో తరగతి విద్యార్థులు ఈరోజు అనగా తేదీ 5- 5- 2025 నాడు అర్గుల్ గ్రామం లో గల మైత్రి గార్డెన్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు.అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాలుపంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆనాటి పాఠశాల ఉపాధ్యాయులు నర్సయ్య మోహన్ రెడ్డి, అశోక్, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ధర్మ ప్రకాష్, వెంకటరమణ,సలావుద్దీన్,వెంకటేశ్, లు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడి అందరిలో ఉత్సాహన్ని నింపారు.ఈ కార్యక్రమంలో 2003- 2004 గోవింద్ పేట్ బ్యాచ్ పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.



# మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలి

### పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: స్త్రీల ఆత్మగౌరవన్ని భంగపరిచే అందాల పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పీవోడబ్ల్యూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు అప్పుగా తెచ్చి తెలంగాణ రాష్ట్రానికి అనవసరమైనటువంటి అందాల పోటీలకు ఖర్చు చేయడం దుర్మార్గమన్నారు. అందంగా ఉంటే ఆత్మవిశ్వాసం గుర్తింపు వస్తాయని అదే వ్యక్తిత్వమని అందాల పోటీల్లో ప్రచారం చేయడం స్త్రీ జాతికి అవమానకరమన్నారు. కార్పొరేటు వ్యాపారం కొరకు స్త్రీని అంగట్లో సరుకుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయడం నీచమైన పని అన్నారు. మహిళలను మరింత లైంగిక హింసకు గురి చేయడానికే తప్ప ఇంకోటి కాదన్నారు. తెలంగాణలో, దేశంలో మహిళలు ఎన్నడూ కూడా అందాల పోటీలు కోరలేదని వారి అభివృద్ధి కోసం ఉపాధి కల్పన కోసం మాత్రమే ఓట్లు వేయడం జరిగిందన్నారు. కానీ అధికారం వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం,బిజెపి ప్రభుత్వం ఉపాధి కల్పించకుండా ప్రభుత్వ విద్య ఆసుపత్రులను కల్పించకుండా కల్లబొల్లి మాటలతో కాలం వెళ్లదిస్తున్నారన్నారు. బికినీ డ్రెస్సులు వేసుకొని తెలంగాణలో అందాల పోటీలు జరుగుతుంటే, ఏ రాజకీయ పార్టీ కూడా వ్యతిరేకించకుండా పెట్టుబడిదారులతో కలిసి ప్రజలను దోపిడీకి గురిచేస్తున్నారని అన్నారు. ప్రగతిశీల ఆలోచనలతో తెలంగాణలో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయుటకై కలిసికట్టుగా తెలంగాణ ప్రజానీకం ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ నగర అధ్యక్ష ,కార్యదర్శులు నీలం లక్ష్మీ, జి.సంజన, పీడీఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ , ఎఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కారల్ మార్క్స్ తదితరులు పాల్గొన్నారు.

# బాంబు పెట్టినట్లు ఫేక్ కాల్ చేసిన ఒకరి అరెస్టు



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో బాంబు పెట్టినట్లు ఫేక్ కాల్ చేసిన వ్యక్తిని సోమవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఒకటో టౌన్ ఎస్ఎచ్ఓ రఘుపతి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. నిజామాబాద్ పట్టణ కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రైల్వే స్టేషన్ నందు ఈనెల 5న రాత్రి బాంబు పెట్టినట్లు కీసర మండలం అంకిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన శ్రీమంత్ గౌడ్, డయల్ 100 కు కాల్ చేశారు. సమాచారాన్ని స్వీకరించిన వెంటనే వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ తన యొక్క సిబ్బందితో హుటాహుటిన డాగ్ స్క్వాడ్, బిడి టీం సహాయంతో పూర్తిగా రైల్వే స్టేషన్ లో అన్ని ప్రాంతాలను క్షుణ్ణంగా గాలించి పరిశీలించి బాంబు లేనట్లుగా నిర్ధారించారు. బాంబు పెట్టినట్లు ఫేక్ డయల్ 100 కి కాల్ చేసిన శ్రీమంత్ గౌడ్ అను వ్యక్తిని పట్టుకొని విచారించారు. తన యొక్క పర్సనల్ సమస్యలతో ప్రజల్లో భయాందోళన గురిచేసి హింసను ప్రేరేపించాలని దురుద్దేశంతో ఫోన్ కాల్ చేశానని తెలిపారు. శ్రీమంత్ గౌడ్ ను న్యాయస్థానం ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

# పాకిస్థాన్ పౌరులను భారతదేశం నుండి వెళ్లగొట్టండి

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: జమ్మూ కాశ్మీర్ పహల్ గాం లో హిందువుల పైన జరిగిన ఉగ్రవా చర్య తరువాత దేశ అంతర్గత శాంతి భద్రతలో భాగంగా పాకిస్థాన్ పౌరులు భారతదేశంను విడిచి పోవాలి అనే కేంద్ర ప్రభుత్వ నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా అమలు చేసి నిజామాబాద్ జిల్లాలో పాకిస్థాన్ పౌరసత్వం ఉన్న వ్యక్తులను వెళ్లగొట్టాలని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్యకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ధన్ పాల్, రాకేష్ రెడ్డిలు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో పాకిస్థాన్ పౌరసత్వం, చెల్లుబాటు కానీ వీసాలతో నివసించే వారిని గుర్తించి వారిని బహిష్కరించాలని సీపీకి సూచించారు. గతంలో నిజామాబాదులో పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న వ్యక్తులు పట్టుపడ్డ సందర్భాన్ని గుర్తు చేస్తూ అనుమానిత ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ చేసి వారిని గుర్తించాలన్నారు. నగర అంతర్గత శాంతి భద్రతలకు విఘతాం కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ మిత్రపక్షం పాలిత రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కఠినంగా అమలు చేయడం లేదని, దీని మూలాన ఉగ్రవాదాన్ని పెంచి పోషించినట్లే అవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కఠినంగా అమలు చేసి రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘతాం కలుగకుండా ఈ దేశ పౌరులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు..?

**లైసెన్సులు తీసుకోమని ప్రోత్సహిస్తున్న వైనం..?**
**జిల్లా ఉన్నతాధికారి కూడా పట్టించుకోని వైనం..?**
**ఫిర్యాదులు వచ్చిన పట్టించుకోని ఎక్సైజ్ శాఖ..?**
**అధికారుల నిర్లక్ష్యమా ముస్తేదారులకు వత్తస..?**
**కామారెడ్డి లో మత్తు వదిలించే మార్గం లేదా..!**
**వార్త రాస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారు..?**
**లైసెన్స్ లేని దుకాణాలు ఎన్నో వాటిపై చర్యలు శూన్యం..?**
**ఎక్సైజ్ శాఖకు తెలియకుండానే నడుస్తున్నాయా..?**
**ప్రభుత్వ పాఠశాలకు అతి సమీపంలో, హైవే రోడ్డుకు పక్కన కల్లు దుకాణం**
**పోలీస్ స్టేషన్ లకు అతి సమీపంలో**



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 5. అసలే వేసవికాలం దాహం తీరేందుకు శరీరం డిహైడ్రేషన్ కాకుండా రకరకాల పళ్ళ రసాయనాలు, అదేవిధంగా గాలి వెళ్తురు నీరు తలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారులు ఓవైపు చెబుతూనే ఉన్నారు. గ్రామాలలో సైతం ఆనవాయితీగా కొందరు మందుబాబులు దాహం తీర్చుకోవడానికి వేడిని ఉపశమనం తగ్గించుకోవడానికి కళ్ళు తాగడానికి అలవాటు పడతారు. ఇలా కల్తీకల్లు తాగడం వలన రోగాల బారిన పడి, పక్షపాతాలు, బిపి, షుగర్, థైరాయిడ్, లాంటి అనేక రోగాలకు దారితీస్తున్న వైనం. అయినా ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడంపై అనుమానాలు రేకిపిస్తున్నాయి. ముచ్చటగా కామారెడ్డి జిల్లాలో వ్యాప్తంగా కల్లు కాంపౌండ్ లో విచ్చలవిడిగా కల్తీ మాఫియా పేట్రేగిపోతోంది. ఇట్టి విషయంపై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం గా నిజాలను వెలికి తీస్తున్న సందర్భం. ఉన్నది ఉన్నట్టుగా వార్త రాస్తే పట్టించుకునే అధికారులే కరువయ్యారు.? ఇంతకీ జిల్లాలో ఎక్సైజ్ అధికారులు ఉన్నారా లేరా అని ప్రజలు వాపోతున్నారు. ఇంత జరిగినా పట్టించుకునే అధికారులు కరువయ్యారా లేక ముస్తేదారుల ముసుగులో ఈ కల్తీ మాఫియా అండదండలతో అధికారులు సర్దుమదుగుతున్నారా..? అనే కోణంలో ప్రశ్నిస్తున్న ప్రజలు వాస్తవానికి కోట్ల రూపాయల లో నకిలీ దందా..?

### ముఖ్యంగా ఆ మండల కేంద్రంలో..?

బస్టాండ్ ప్రాంగణంలో కళ్ళు కాంపౌండ్ అంతేగాక పది మీటర్ అ దూరంలో ఆలయం, 100 మీటర్ల దూరంలో ప్రభుత్వ ఆసుపత్రి, గ్రామపంచాయతీ కార్యాలయం, అంతేగాక 50 మీటర్ల దూరంలో పోలీస్ స్టేషన్ ఇంత ఏదోచ్చగా ఎవరికి అనుసన్నాలో జరుగుతుంది.అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయానికి వెనకాల పది మీటర్ల దూరంలో కళ్ళు కాంపౌండ్ దాని పక్కనే రైతు వేదిక, ఇదే కార్యాలయానికి గుమ్మం ముందే మరో కల్లు దుకాణం ఇలా ఎందుకు దుకాణాలు ప్రోత్సహిస్తున్నారు. వీరిపై చర్యలు లేవా..? అదేవిధంగా ఆర్ అండ్ బి రోడ్డు కు ఆనుకుని మరో కల్లు దుకాణం దాని పక్కనే ఓ ప్రైవేట్ పాఠశాల ఇంత జరుగుతున్న నిమ్మ గునేరెత్తిన ఎక్సైజ్ శాఖ

### గత పక్షం రోజుల క్రితం..!

ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలలో ఏరులై పారుతున్న కల్తీకల్లు పై ప్రభుత్వం కట్టడి చేసింది అంతేగాక అక్కడ ఉన్న ప్రజలు అవస్థకు గురైంది ప్రభుత్వం యంత్రాంగం హుటాహుటిన పరుగులెత్చారు. బాధిత కుటుంబాలను ఓదార్చారు. ఎక్సైజ్ శాఖ మందలించారు. కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని కల్తీకల్లు పై కాంప్రమైజ్ అయ్యేది లేదు అనే రీతిలో పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా పాలన అధికారులు కూడా గట్టిగానే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కల్లుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కల్తీ కల్లు ను అరికట్టాలని ఆంక్షలు విధించారు.

### ప్రభుత్వ ఆదాయానికి గండి..?

అధికారకులకు మాత్రం దండిగా అందుతున్నాయా? చుట్టూ వాతావరణం ప్రజల ఇళ్ల మధ్యలో ఈ కళ్ళు దుకాణం నడుపుతున్నారు. కల్లు తాగిన మందుబాబులు ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అదేవిధంగా చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఆడ మగ అనే వ్యత్యాసం చూపకుండా వయసుతో సంబంధం లేకుండా మందుబాబుల ఆగడాలు రెచ్చిపోతున్నాయి.

### దీనంతటికీ కారణం ఏమిటి..?

ఈ కల్లు కాంపౌండ్ ని ఇక్కడ నుండి ఊరికి దూరాన ఉంచాలి. అదేవిధంగా కల్తీ లేని కళ్ళు అమ్మాలి. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు లోబడి దుకాణాలను నడిపించాలి. కానీ అలా కాకుండా అధికారుల అండదండలతో రెచ్చిపోయిన కల్తీ మాఫియా కోట్లకు పరిగెత్తుతున్నారు. అదేవిధంగా ఎక్సైజ్ శాఖ నిదురపోతుందా..? కేవలం శాంతి లకు మాత్రమే ప్రెస్ నోట్ రిలీజ్..! తర్వాత అంతా ఉత్తుత్తి.. శాంపిల్ల సేకరణ పై ఆంక్షలు మర్చిపోతారు. ఇప్పటివరకు ఇంత జరుగుతున్న ఏ ఒక్క దుకాణం పైన కూడా కేసు నమోదైన దాఖలాలు లేవు..?

### కారణం ఏమిటి ఎందుకు ఎలా..?

అంతా అధికారుల అండదండ.! ఇంకా చెప్పుకుంటూ పోతే ఎల్లారెడ్డి రాష్ట్ర హైవే రోడ్డు కు సుమారు 100 మీటర్ల దూరంలో కళ్ళు కాంపౌండ్, చుట్టూ ప్రజల నివాసపు ఇల్లు లు, ప్రభుత్వ పాఠశాలకు అతి సమీపంలో విచక్షణ రహితంగా కల్తీకల్లు పక్కనే అమ్మడం వలన నేటి బాలలే రేపటి పౌరులు కాస్త పెడదారి పట్టి చెడు వ్యసనాలకు బానిస అయ్యే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికైనా అధికార యంత్రాంగ స్పందిస్తారా లేదా..? అని ప్రశ్నిస్తున్నారు.

కామారెడ్డి జిల్లాలో పరిధిలోని కల్లు కాంపౌండ్ లో విచ్చలవిడిగా కల్తీ మాఫియా పేట్రేగిపోతోంది. ఇట్టి విషయంపై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం గా నిజాలను వెలికి తీస్తున్న సందర్భం. ఉన్నది ఉన్నట్టుగా వార్త రాస్తే పట్టించుకునే అధికారులే కరువయ్యారు.? ఇంతకీ జిల్లాలో ఎక్సైజ్ అధికారులు ఉన్నారా లేరా అని ప్రజలు వాపోతున్నారు. ఇంత జరిగినా పట్టించుకునే అధికారులు కరువయ్యారా లేక ముస్తేదారుల ముసుగులో ఈ కల్తీ మాఫియా అండదండలతో అధికారులు సర్దిమదుగుతున్నారా..? అనే కోణంలో ప్రశ్నిస్తున్న ప్రజలు వాస్తవానికి కోట్ల రూపాయల లో నకిలీ దందా..? అధికారకులకు మాత్రం దండిగా..మ్యామ్యాలు?

అందుతున్నాయా? చుట్టూ వాతావరణం ప్రజల ఇళ్ల మధ్యలో ఈ కల్లు దుకాణం నడుపుతున్నారు. కల్లు తాగిన మందుబాబులు ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అదేవిధంగా చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఆడ మగ అనే వ్యత్యాసం చూపకుండా వయసుతో సంబంధం లేకుండా మందుబాబుల ఆగడాలు రెచ్చిపోతున్నాయి.దీనిపై జిల్లా పాలనాధికారి స్పందిస్తారా లేదా వేచి చూడాలి..?